# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు
# జనవరి 2013
# ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జనవరి 2013
## ప్రభువు యొక్క స్వరము
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
**ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు**

ప్రభువైన యేసు క్రీస్తు యొక్క స్వరమును వినుటకు ప్రతీచోటా జనులందరిని సిద్ధాంతము మరియు నిబంధనలు ఆహ్వానించుచున్నది (సి మరియు ని 1:2, 4,11,34; 25:16 చూడుము). అది ఏర్పరచబడిన ప్రవక్తలకు బయల్పాటు ద్వారా ఆయన సందేశములు, హెచ్చరికలు, మరియు ప్రోత్సాహకరమైన ఉద్భోదలతో నిండియున్నది. సూచన, శాంతి, మరియు హెచ్చరిక గల సందేశములతో మన విశ్వాసపు ప్రార్థనలకు దేవుడు ఎలా జవాబివ్వగలరో ఈ బయల్పాటులందు మనము చూడగలము.

మన ప్రార్థనలందు దేవుడు మనము ఏమి చేయాలని కోరుతున్నారో తెలుసుకొనుటకు, ఈ జీవితములో మరియు తరువాత జీవితములో, శాంతి మరియు సంతోషమును మరియు మనముందున్న దానిని కనుగొనుటకు మనము చేయాల్సిన దానిని  మనము కోరతాము. సామాన్యులైన జనుల ద్వారా మరియు ప్రవక్తల ద్వారా వినయముగల ప్రార్థన ద్వారా అడగబడిన అటువంటి ప్రశ్నలకు జవాబులతో సిద్ధాంతము మరియు నిబంధనలు నిండియున్నది. మన భౌతిక శ్రేయస్సు మరియు నిత్య రక్షణ గురించి ప్రశ్నలకు ఎలా జవాబులను పొందాలను దానిని బోధించుటకు అది ప్రశస్తమైన మార్గదర్శి కాగలదు.

ప్రభువైన యేసు క్రీస్తునందు వినయము మరియు విశ్వాసము ముఖ్యమైనవి. మోర్మన్ యొక్క గ్రంథమును అనువదించుటలో సహాయపడుటకు ఆలీవర్ కౌడరీ తన కోరిక గురించి ప్రభువు నుండి జవాబును పొందాడు: “విశ్వాసము లేకుండా నీవేమి చేయలేవని జ్ఞాపకముంచుకొనుము; కాబట్టి విశ్వాసమందు అడుగుము. వీటిని అలక్ష్యము చేయకుము; నీవు అడగకూడని దానిని అడగకుము” (సి మరియు ని 8:10).

సిద్ధాంతము మరియు నిబంధనలలో పలుమార్లు ఆయన తనకు సహాయమిచ్చుటకు ముందు విశ్వాసము మరియు వినయము అవసరమయ్యేను. దీనికి ఒక కారణము ఆయన జవాబులు మనము ఆశించిన విధానములో రాకపోవచ్చు. అవి ఎల్లప్పడు అంగీకరించుటకు సులభమైనవి కావు.

సంఘ చరిత్ర మరియు మన పూర్వీకుల అనుభవాలు ఈ వాస్తవమును వివరిస్తాయి. మా ముత్తాత హెన్రీ ఐరింగ్ 1855లో బోధింపబడిన పునఃస్థాపించబడిన సువార్తను అతడు విన్నప్పడు తాను చేయాల్సిన దానిని తెలుసుకొనుటకు ఉద్రేకముగా ప్రార్థన చేసాడు. జవాబు ఒక స్వప్నములో వచ్చింది.

పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ ఎరాస్టస్ స్నోతో మరియు విలియమ్ బ్రౌన్ అను పేరుగల ఎల్డర్‌తో పాటు బల్లవద్ద తాను కూర్చున్నట్లు అతడు కలగన్నాడు. ఎల్డర్ స్నో ఒక

గంట అనిపించినంతసేపు సువార్త యొక్క సూత్రములను బోధించారు. తరువాత ఎల్డర్ స్నో అన్నారు, "యేసు క్రీస్తు యొక్క నామములో నీవు బాప్తీస్మము తీసుకోవాలని నేనాజ్ఞాపిస్తున్నాను మరియు ఈ వ్యక్తి (ఎల్డర్ బ్రౌన్). . . నీకు బాప్తీస్మమిస్తాడు."1 అమెరికా, సె. లూయిస్, మిస్సోరిలో ఉదయకాలములో 7.30 కు వర్షపు నీటి కొలనులో హెన్రీ ఐరింగ్ బాప్తీస్మము పొందుటకు విశ్వాసము మరియు వినయము కలిగియున్నందుకు నా కుటుంబము కృతజ్ఞత కలిగియున్నది.

ఆయన ప్రార్థనకు జవాబు ప్రభువు నుండి వినగల స్వరముగా రాలేదు. అది లీహైకు వచ్చినట్లుగా, రాత్రియందు దర్శనము మరియు కలలో వచ్చింది (1 నీఫై 8:2 చూడుము).

జవాబులు భావనలుగా కూడ వస్తాయని ప్రభువు మనకు బోధించారు. సిద్ధాంతము మరియు నిబంధనలలో ఆలీవర్ కౌడరీకి ఆయన బోధించారు, "ఇదిగో, పరిశుద్ధాత్మ ద్వారా నీ మనస్సు మరియు నీ హృదయములో నేను నీతో చెప్పెదను, అది మీపైకి వచ్చును మరియు అది మీ హృదయములో వశించును" (సి మరియు ని 8:2).

ఆయన ఆలీవర్‌ను ఈవిధంగా ప్రోత్సహించారు: "విషయము గురించి నీ మనస్సుతో శాంతిని నేను మాట్లాడలేదా? దేవుని కంటె గొప్ప సాక్ష్యమును నీవేమి పొందగలవు?" (సి మరియు ని 6:23).

జవాబులు హెచ్చరికలుగా అదేవిధంగా శాంతిగా భావించబడతాయని సిద్ధాంతము మరియు నిబంధనలు, సంఘ చరిత్ర, మరియు తన బాప్తీస్మము తరువాత వెంటనే తన మిషనుపై హెన్రీ ఐరింగ్ ద్వారా ఉంచబడిన చరిత్ర నాకు బోధించాయి.

1857 ఏప్రిల్‌లో, పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ పార్లీ పి. ప్రాట్ ఇప్పడు అమెరికా, ఓక్లాహోమా గా ఉన్న దానిలో ఒక సమావేశమునకు హాజరయ్యెను. ఎల్డర్ ప్రాట్ యొక్క 'మనస్సు నిరుత్సాహపూర్వకమైన అవంతరాలతో నిండెను. . .  భవిష్యత్తు లేక ఏవిధంగానైన తప్పించుకొనుటను గ్రహించలేకపోయెను."2 తరువాత వెంటనే అపొస్తలుని బలిదానము విచారకరమైన వార్తను హెన్రీ వ్రాసాడు. కార్థేజ్‌కు వెళ్ళుటలో ప్రవక్త జోసఫ్ చేసినట్లుగా, అపాయకరమైన భావనలు లక్ష్యపెట్టకుండా ఎల్డర్ ప్రాట్ తన ప్రయాణమును కొనసాగించాడు.

ప్రభువు ఎల్లప్పడు విశ్వాసముగల వినయ ప్రార్థనకు జవాబిచ్చునని నా సాక్ష్యము. సిద్ధాంతము మరియు నిబంధనలు మరియు మన స్వంత అనుభవము అవి నడిపింపు, సత్యము యొక్క నిర్ధారణ, లేక హెచ్చరిక అయినప్పటికిని, ఆ జవాబులు ఎలా గుర్తించాలి మరియు విశ్వాసమందు ఎలా అంగీకరించాలో మనకు బోధించును. మనము ఎల్లప్పడు ప్రభువు యొక్క ప్రేమగల స్వరమును విని మరియు గుర్తిస్తామని నేను ప్రార్థిస్తున్నాను.

వివరణలు

1. "The Journal of Henry Eyring: 1835–1902" (unpublished manuscript in author's possession).
2. "The Journal of Henry Eyring: 1835–1902."

ఈ సందేశము నుండి బోధించుట

1. ఈ సందేశములోని ప్రార్థన గురించి పేరాలను కలిసి చదువుటకు ఆలోచించుము. మీరు దానిని చదివినప్పడు, దేవుడు ప్రార్థనలకు ఎలా జవాబిస్తారో జాగ్రత్తగా వినుటకు కుటుంబ సభ్యులను అడుగుము. ప్రార్థన యొక్క ప్రాముఖ్యత గురించి సాక్ష్యమిచ్చుటకు ఆలోచించుము.

2. ప్రార్థనలో జనుల ద్వారా అడగబడిన ప్రశ్నలకు జవాబులతో సిద్ధాంతము మరియు నిబంధనలు నిండియున్నది. వారి ప్రశ్నలకు (బయల్పాటులు) జవాబులు ఎన్నడును వ్రాయబడని యెడల ఏమిటి? ఆత్మ యొక్క ప్రేరేపణలను గుర్తించి మరియు అనుసరించుట నేర్చుకోమని కుటుంబమును ప్రోత్సహించుము. వారి దినచర్య పుస్తకములందు ప్రార్థన గురించి వారి ఆలోచనలు వ్రాయుటకు వారు కోరవచ్చును.

## ప్రేరేపణల కొరకు వినుట

### మరియా ఇసాబెల్ మోలినా చేత

ఒకరాత్రి మా పిన్ని కూతురు ఇంటి నుండి పారిపోయింది, అందుచేత నేను ఆమె కోసం వెదకుచూ త్వరపడి వెళ్ళాను. నేను ప్రయాణిస్తుండగా, నాకు సహాయపడమని ఆత్మ కొరకు నేను ప్రార్థించాను. దేవుడు నాకు జవాబిచ్చి నడిపిస్తారని నేనెరుగుదును, మరియు ఆత్మ యొక్క ప్రేరేపణలను వినుటకు నేను ప్రయత్నించాను. కాని నేనేమి వినలేనప్పుడు, నేను నిరాశ చెందసాగాను మరియు ఆత్మ నన్ను ప్రేరేపించుటలేదని నేను భావించసాగాను. నేను ఇంకా కొంత దూరము వెళ్ళి వెదకాలని కోరినప్పటికిని, నా బంధువు ఇంటి చుట్టూ ఉన్న ప్రదేశములో ఉండాలని నేను భావించాను. మరొకసారి ఆ ప్రాంతము చుట్టూ ప్రయాణించాలని నేను నిర్ణయించాను. ఒక కూడలిలో నేను ఆగినప్పుడు, ఒక బాలిక నడుస్తున్న నీడను నేను చూసాను. నేను నా బంధువురాలిని కనుగొన్నాను!

నేను కారు బయటకు దిగి, ఆమె వద్దకు పరుగెత్తినప్పుడు, అదే ప్రాంతములో నేను ఆగాలని భావించుటకు సహాయపడుట ద్వారా మార్గము వెంబడి ఆత్మ నన్ను నడిపించిందని నేను గ్రహించాను. నేను మెల్లని స్వరము కొరకు వినుచున్నాను కనుక, నేను దాదాపు ఆత్మ యొక్క ప్రేరేపణలను నిర్లక్ష్యము చేయబోయాను. అనేకసార్లు మనము స్వరము వినము కాని మన హృదయాలలో భావనలను అనుభూతిచెందుతామని నేను తరువాత గ్రహించాను.

ఆత్మ యొక్క నడిపింపు కొరకు నేను చాలా కృతజ్ఞత కలిగియున్నాను. నిజముగా ఆయన ఎల్లప్పుడు అక్కడున్నారు! లేఖనములు చెప్పినట్లుగా, “పరిశుద్ధాత్మ మీ సహవాసిగా ఉండును” (సి మరియు ని 121:46).

ఆత్మ యొక్క నడిపింపుకు మనము యోగ్యత కలిగియుండి మరియు మనము ఆసక్తి చూపిన యెడల, అనేకమందికి మేలు చేయుటకు దేవుని హస్తములందు సాధనములుగా మనముండగలము. ఆత్మ యొక్క ఎడతెగని సహవాసముతో, మనము వెళ్ళవలసిన మార్గమును మనమెరుగుదుము.

ప్రార్థనలు అనేక భిన్న విధాలుగా జవాబివ్వబడగలవని అధ్యక్షులు ఐరింగ్ బోధిస్తున్నారు. ఆ విధానములలో కొన్నిటిని కనుగొనుటకు లేఖనములను సాహసముగా పరిశోధించుటను మీరు చేయగలరు.

క్రింది ప్రతీ లేఖనమును చూడుము. మీ దినచర్య పుస్తకములో, ప్రార్థనకు జవాబులను గూర్చి ఈ లేఖనాలు చెప్ప దానిని వివరించుటకు కొన్ని మాటలను వ్రాయుము.

ప్రార్థనలు జవాబివ్వబడుటతో మీ స్వంత అనుభవాలను గూర్చి మీ దినచర్య పుస్తకములో కూడ మీరు వ్రాయగలరు.

యోహాను 14:26.
సిద్ధాంతము మరియు నిబంధనలు 6:22--23
సిద్ధాంతము మరియు నిబంధనలు 8:2
సిద్ధాంతము మరియు నిబంధనలు 9:8--9
సామెతలు 8:10--11

© 2013 by Intellectual Reserve, Inc.

అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. First Presidency Message, January 2013 యొక్క అనువాదము, Telugu. 10661 421

# దర్శించి బోధించు సందేశము, జనవరి 2013

# మిషనరీ కార్యము

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయో గించుము. అధిక సమాచారము కొరకు **reliefsociety.lds.org** వెళ్ళుము.

కడవరి దిన పరిశుద్ధులు "మనుష్యుల ఆత్మల రక్షణ కొరకు (ప్రభువు యొక్క) తోటలో పని చేయుటకు" (సి మరియు ని 138:56) పంపబడ్డారు, అది మిషనరీ కార్యమును కలిగియున్నది. సువార్తను పంచుకొనుటకు మనకు అధికారికమైన మిషను పిలుపు అవసరములేదు. ఎవరి జీవితాలు సువార్త చేత దీవించబడతాయో వారు మన చుట్టూ ఉన్నారు, మరియు మనల్ని మనము సిద్ధపరచుకొన్నప్పుడు, ప్రభువు మనల్ని ఉపయోగిస్తారు. దర్శించు బోధకులు వారి ఆత్మీయ బాధ్యతలను హత్తుకొంటారు మరియు "మనుష్యుని యొక్క అమర్త్యత్వము మరియు నిత్య జీవమును తెచ్చుటకు" (మోషే 1:39) సహాయపడతారు.

1842లో ప్రవక్త జోసఫ్ స్మిత్ ఉపశమన సమాజమును ఏర్పరచినప్పడు, స్త్రీలు పేదవారిని చూచుట మాత్రమే కాదు కాని ఆత్మలను కూడ రక్షించాలని అతడు అన్నాడు. అదింకను మన లక్ష్యముగా ఉన్నది.

"ప్రభువు . . . ఇతరులకు దానిని పంచుకొను వారికి సత్యము యొక్క సాక్ష్యమును అప్పగించును," అని ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులైన అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ అన్నారు. "ఇంకా మరింతగా, ప్రభువు తన సంఘ సభ్యులు '(వారి నోర్లను) అన్ని సమయములందు తెరచి, (ఆయన) సువార్తను ఉత్సాహముగల ధ్వనితో ప్రకటించాలని' ఆశిస్తున్నారు (సి మరియు ని 28:16). . . . కొన్నిసార్లు సాక్ష్యము యొక్క ఒక్క వాక్యము సంఘటనలను కదలించగలదు అది వేరొకరి జీవితమును నిత్యత్వము కొరకు ప్రభావితం చేయును."2

లేఖనముల నుండి

సిద్ధాంతము మరియు నిబంధనలు 1:20--23; 18:15; 123:12

మన చరిత్ర నుండి

మునుపటి జెకోస్లోవేకియాకు చెంది ఒల్గా కొవారొవా యొక్క వృత్తాంతము ఉపశమన సమాజపు చరిత్ర నుండి సభ్య మిషనరీ కార్యము యొక్క మాదిరి. 1970లో, ఒల్గా పండిత విద్యార్థి మరియు లోతైన ఆత్మీయ జీవితము కొరకు ఆకలిగొన్నది. ఆమె 75 సంవత్సరాల ఒట్కార్ వొజ్‌కువ్‌కా, కడవరి దిన పరిశుద్ధుడిని గమనించింది. "అతడు తన వయస్సులో డబ్బైదు సంవత్స రాలుగా నాకు కనబడ్డాడు కాని అతని హృదయము పద్ధెనిమిదికి సమీపంగా ఉన్నది మరియు సంతోషముతో నిండియున్నది," అమె అన్నది. "మానవ ద్వేషముగల ఆ సమయమందు జెకోస్లోవే కియాలో అది చాలా అసాధారణమైనది."

వారు ఏవిధంగా సంతోషాన్ని కనుగొన్నారో ఒల్గా ఒట్కార్‌ను అడిగింది. వారు ఆమెను మిగిలిన సంఘ సభ్యులకు పరిచయము చేసారు మరియు ఆమెకు ఒక మోర్మన్ యొక్క గ్రంథమును ఇచ్చారు. ఆమె దానిని ఆతృతగా చదివింది మరియు త్వరలో బాప్తీస్మము పొంది, నిర్ధారించబడింది. ఆ సమయమునుండి ఒల్గా రాజకీయ అణిచివేతగల లోకములో మంచి కొరకు ప్రభావితం చేయబడింది. ఆమె తన చిన్న బ్రాంచిలో ఉపశమన సమాజ అధ్యక్షురాలిగా సేవ చేసింది మరియు క్రీస్తు వద్దకు వారిని తెచ్చుట ద్వారా ఇతర ఆత్మలను రక్షించుటకు సహాయపడింది.3

నేనేమి చేయగలను?

1. నేను దర్శించు సహోదరీలతో నా సాక్ష్యమును నేను పంచుకొన్నప్పుడు పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణలను నేను అనుసరిస్తున్నానా?
2. నేను కావలికాయు సహోదరీలు సువార్తను నేర్చుకొనుటకు నేనేవిధంగా సహాయపడుచున్నాను?

వివరణలు

1. See *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 453.
2. Dieter F. Uchtdorf, “Waiting on the Road to Damascus,” *Liahona,* May 2011, 76–77.
3. *నా రాజ్యములోని కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము* (2011), 92--95 చూడుము.

అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Visiting Teaching Message, January 2013 యొక్క అనువాదము. Telugu. 10661 421